SET - I

IX 01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - ఎ & బి

**తరగతి: 9** | **(గరిష్ఠ మార్కులు: 40 )** | **సమయం: 2.45 గం॥**

---

## మూల్యాంకన సూచనలు

I. అ) 1). వాక్యాల వరుసక్రమం

ఆ) ఏడేళ్ల వయస్సులో నరేన్‌ను మెట్రో పాలిటన్ ఇనిస్టిట్యూషన్‌లో చేర్పించారు.

అ) నరేంద్రుడు బి.ఎ పట్టా పొందాడు.

ఈ) వివేకానందస్వామి చికాగోలో ప్రసంగించారు.

ఇ) 1897 మే నుండి 1898 జనవరి వరకు వివేకానంద స్వామి ఉత్తర భారత దేశంలోని ఎన్నో నగరాలకు వెళ్లారు.

(సూచన: సక్రమంగా అమర్చిన ప్రతిసంఘటనకు ఒక మార్కు చొప్పున గరిష్ఠంగా 4 మార్కులివ్వబడును)

ఆ) 2) పుణ్యమను చిత్తశుద్ధితో చేయాలి.

3) చిన్న విత్తనం కల చెట్టు - మఱ్ఱి చెట్టు.

4) కొదువ అనగా 'లోటు' అని అర్థం.

5) ఐచ్ఛికం.(ప్రశ్న అర్థవంతంగా ఉండాలి)

ఇ) 6) పారిశ్రామికీకరణం, ప్రపంచీకరణ, వ్యాపార - వాణిజ్య పరమైన లాభాపేక్ష మొదలైన కారణాలతో జీవ వైవిధ్యం ప్రమాదంలో పడుతోంది.

7) అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువు పెద్దపులి.

8) డోడో, హంస వంటి పక్షి జాతులు అంతరించాయి.

(ఒక పక్షి జాతి పేరు వ్రాసినా పూర్తి మార్కు ఇవ్వబడును)

9) ఐచ్ఛికం.(ప్రశ్న అర్థవంతంగా ఉండాలి)

ఈ) 10) పుస్తక ప్రదర్శన 10 రోజులు జరుగుతుంది.

11) ప్రతి రోజూ సాయంత్రం 5 గం॥ నుండి 7గం॥ వరకు ప్రముఖుల ఉపన్యాసాలు ఉంటాయి.

12) విజయవాడ గవర్నరుపేటలోని పుస్తక ప్రియులు ఈ ప్రకటన చేశారు..

13) ఐచ్ఛికం.(ప్రశ్న ఆర్థవంతంగా ఉండాలి)

## II. స్వీయరచన:

అ) 14) ఒకరోజు రాత్రి జ్యోతిరావు పూలే ఆయన భార్య నిద్రకుపక్రమించేరు. ఇద్దరు మనుషులు

జ్యోతిని చంపడానికి గొడ్డళ్లతో వచ్చేరు.

సావిత్రీబాయి ప్రార్థించినా వారు వినలేదు.

బీదవాళ్లకు సాయంచేయడం తన జీవితాశయమనీ వాళ్ల చేతుల్లో తాను చావడానికి సిద్ధమనీ జ్యోతిరావ్ అన్నాడు.

అతని మాటలతో వారిద్దరూ గొడ్డళ్లు క్రింద పారేశారు.

ఈ విధంగా జ్యోతిరావు పూలే వారిని మంచివారిగా మార్చాడు.

(సూచన: ప్రతి పాయంట్‌కు ½ మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులివ్వబడును)

15) బూర్గుల రామకృష్ణారావుగారు బహుముఖ ప్రజ్ఞావంతులు

ఆయన పొట్టిగా ఉండేవారు. నిరాడంబరంగా ఉండేవారు.

అవసరమైనపుడు తన ప్రజ్ఞను ప్రదర్శించేవారు.

న్యాయవాదిగా కేసు వాదించేటపుడు సునిశిత మేధను ప్రదర్శించేవారు.

రాజకీయలలో కూడా సుంకుచితంగా ఉండేవారు కాదు.

ఆయన సౌజన్యానికి మారుపేరు, బహుభాషావేత్త.

కనుకనే పి.వి.గారు ఆయన గురించి అలా అన్నారు.

(సూచన: ప్రతి పాయంట్‌కు ½ మార్కు చొప్పున గరిష్ఠంగా 2 మార్కులివ్వబడును)

ఆ) 16) ఆ రోజులలో స్త్రీలను బయటకు వెళ్లనిచ్చేవారు కాదు.

అత్తవారింట్లో కట్టుబాట్లలో ఉండాలని చిన్నతనం నుండీ చెప్పేవారు.

స్త్రీ వంటింటికే పరిమితం. ఆమెకు చిన్నతనంలోనే వంటపొయ్యి అప్పచెప్పేవారు.

భర్తనీ, అత్తమామల్నీ సేవించాలి.

బాల్యవివాహాలు చేసేవారు. బాలికలకు చదువు చెప్పించేవారు కాదు. స్త్రీలకు స్వాతంత్ర్యం లేదు.

ఆడపిల్లకు అత్తవారిల్లే సొంత ఇల్లు అని నూరిపోసేవారు.

పుట్టిల్లు పరాయిదనే భావన కలిగించేవారు.

ఆడపిల్లను అల్లరి కూడా చేయనిచ్చేవారు కాదు.

(సూచన: ప్రతి పాయంట్ ½ మార్కు చొప్పున గరిష్ఠంగా 4 మార్కులివ్వబడును)

(లేదా)

డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు పర్షియన్ ట్యూటరుగ కొంతకాలం పనిచేశారు.

న్యాయవాదిగా పని చేశారు. హైదరాబాదు స్టేటు కాంగ్రెసులో ప్రముఖ నాయకునిగా పనిచేశారు.

మంత్రిగా పనిచేశారు. ముఖ్యమంత్రిగా పనిచేశారు.

రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పనిచేశారు.

కొంతకాలం రాజ్యసభసభ్యులుగా ఉన్నారు.

అనేక కమిటీలకు అధ్యక్షులుగా ఉన్నారు.

అనేక కమీషన్లకు అధ్యక్షులుగా ఉన్నారు.

(సూచన: ప్రతి పాయింట్ ½ మార్కు చొప్పున గరిష్ఠంగా 4 మార్కులివ్వబడును)

ఇ) 17) శీర్షిక - ½ మార్కు

ప్రారంభం – ½ మార్కు

విషయం – 3 మార్కులు

(శాంతి ఆవశ్యకత)

ప్రచురించిన వారి చిరునామా – 1 మార్కు

మొత్తం: 5 మా॥

(లేదా) **లేఖ**

స్థలము, తేది. } 1 మార్కు

సంబోధన - ½ మార్కు

విషయయం

(తెలుగు గొప్పదనం, నేర్చుకొవడం వలన ప్రయోజనం) – 3 మా॥

చిరునామా - ½ మార్కు

ముగింపు - ½ మార్కు

మొత్తం: 5 మా॥

18) **ఐచ్ఛికం:**

(సందేశం సంస్కారవంతంగా ఉండాలి. అభివృద్ధి కారకం కావాలి. మంచి పదజాలం ప్రయోగించాలి. వాక్యనిర్మాణం బాగుండాలి. అప్పుడు పూర్తిగా 5 మార్కులివ్వబడును)

(లేదా)

దుష్టుడైన ధనవంతుని ఆశ్రయించకూడదు.
సత్యాన్ని తప్పకూడదు. చెడునడత ఉండకూడదు
తగినట్లు ప్రవర్తించాలి. చెడ్డవారితో స్నేహంచేయకూడదు.
కొద్దిగా కూడా గర్వపడకూడదు. నీతి మార్గాన్ని తప్పకూడదు.
కవులతో వైరం పనికిరాదు. బీదలను బాధించకూడదు. భక్తులను నిందించకూడదు.
(సూచన: ప్రతి పాయింట్ ½ మార్కు చొప్పున గరిష్ఠంగా 5 మార్కులివ్వబడును)

## పార్టు - బి

19. ఎ
20. బి
21. డి
22. సి
23. సి
24. ఎ
25. బి
26. డి
27. ఎ
28. డి
29. సి
30. బి
31. ఎ
32. ఎ
33. ఎంత బాధ పడినా ఎవరూ పట్టించుకోని సందర్భంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.
34. వృధాగా చేసే గొప్ప ప్రయత్నాన్ని గురించి వివరించే సందర్భంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.
35. చేసిన పని పనికిరాకుండా పోయిన సందర్భంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.

36, 37, 38 – ఐచ్ఛికం.

(ఇచ్చిన పదానికి తగిన వాక్య ప్రయోగం ఉండాలి)

SET - I

IX 01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - ఎ & బి

తరగతి: 10 (గరిష్ఠ మార్కులు: 40 ) సమయం: 2.45 గం॥

---

సూచన : 4 వాక్యాలలో ఏ వాక్యం సంఘటనా క్రమంలో ఉన్నా ఒక్కొక్క వాక్యానికి ఒక్కొక్క మార్కు చొప్పున ఇవ్వవచ్చును.

1 ఆ) విశ్వామిత్ర మహర్షి అనుమతితో ధనుస్సు మధ్యభాగాన్ని అవలీలగా పట్టుకున్నాడు రాముడు.

అ) ధనుర్విద్యలో ఆరితేరిన రాముని చేయి సోకగానే ఆధనుస్సు వంగింది

ఇ) అల్లెతాడును ఆ[illegible]తం లాగాడు రాముడు.

ఈ) పిడిగుపాటులా భయంకర శబ్దాన్ని చేస్తూ విల్లు ఫెళ్ళున విరిగింది

2. **పద్య భావం**

పద్యానికి అనుగుణంగా, అర్థవంతంగా భావం రాయాలి

అక్షర దోషాలకు ఒక్కొక్కదానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి

మొత్తం దోషాలకు 2 మార్కులకు మించి తగ్గించరాదు.

ఓవేమా! తల్లి తండ్రుల మీద దయలేని కుమారుడు పుడితే ఏంటి? మరణిస్తే ఏంటి? పుట్టలోని చెదలు పుట్టి మరణిస్తున్నాయి కదా!

**అపరిచిత గద్యం**

3) శ్రీకారం చుట్టు

4) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పుట్టినరోజునాడు మొక్కను నాటి సంరక్షించడం.

5) మొక్కలను పెంచక పోవడంవలన పర్యావరణానికి తూట్లుపడి వాతావరణ కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

6) ఐచ్చికం.(ప్రశ్న అర్థవంతంగా ఉండాలి)

**కరపత్రం**

7) విద్యార్థులనుద్దేశించి ప్రచురించబడింది. భారత స్కౌట్స్ మరియు గైడ్స్ సంస్థవారు ప్రచురించారు.

8) స్వయంక్రమశిక్షణ, సానుకూల దృక్పథం, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి.

9) వేదికలపై మాట్లాడటం, మాక్ పార్లమెంట్, విద్యార్థివేద్కోలు సభలు, వార్షికోత్సవాలు

నిర్వహించడం

(ఈ నాల్గింటిలో ఏ ఒక్కటి రాసినా మార్కులు ఇవ్వవచ్చును)

10) ఐచ్చికం.( అర్థవంతంగా ప్రశ్న తయారి)

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత:

### లఘుప్రశ్నలు

- ♦ నాలుగు వాక్యాలలో జవాబు పూర్తిచేయాలి
- ♦ మూల్యాంకనసూచనలు : అక్షర దోషాలకు 1/2 మార్కు కంటె ఎక్కువతగ్గించరాదు

11) 1) కైకేయి అత్తవారింటికి వచ్చినప్పుడు వెంటవచ్చిన అరణపు దాసి మంథర

2) శ్రీరామునికి పట్టాభిషేకం చేస్తున్నారని మంథర సహింపలేక కళ్ళల్లో నిప్పులు పోసుకుంది. రామునికి పట్టాభిషేకం జరిగితే కౌసల్యకు కైక దాసి అవుతుందని మనసు మార్చింది. గతంలో దశరధుడు ఇచ్చిన వరాలు ఉపయోగించుకోమని కైకేయికి సలహా చెప్పింది.

12) 1. విశ్వామిత్రుని వలన శ్రీరాముడు బల, అతిబల విద్యలను నేర్చుకున్నాడు. వీటి ప్రభావంవల్ల అలసట, ఆకలి దప్పులు ఉండవు, రూపకాంతులు తగ్గవు. ముల్లోకాల్లో ఎదురొడ్డి నిలిచేవారు ఉండరు.

13) 1. భరతుడు అయోధ్య వాసులతో కూడి బయలుదేరాడు..

2) అడవిలో అలజడి విన్న లక్ష్మణుడు భరతుడు దుర్బుద్ధితో ససైన్యంగా వస్తున్నాడనీ మనం ధనుర్బాణాలను సిద్ధం చేసుకుందామని అన్న రామునితో చెప్పాడు.

3) శ్రీరాముడు లక్ష్మణుని ఆలోచనలో పొరపాటు ఉందనీ, భరతుడు అలాంటివాడు కాదనీ, చెప్పాడు.

4) అంతేకాక నీకు రాజ్యకాంక్ష ఉంటే చెప్పు భరతునితో చెప్పి ఆరాజ్యాన్ని నీకే ఇప్పిస్తానన్నాడు శ్రీరాముడు.

(ఈ విధంగా ప్రశ్నకు అనుసరించిన 4 వాక్యాములు రాసినందుకు మార్కులు ఇవ్వవలెను)

14) 1) రావణుడు మారీచుని వద్దకు వెళ్ళి మాయాలేడిగా సీతాపహరణకు సాయం చేయమని కోరతాడు.

2) ఆ ఆలోచన ను విరమించుకోవడం మంచిదని పరిపరి విధాల మారీచుడు రావణునికి నచ్చ చెపుతాడు.

3) మారీచుని మాటలు పెడచెవిన పెట్టి "నేను చెప్పినట్లు చేయకుంటే నాచేతిలో చావు తప్పదని" హెచ్చరించాడు.రావణుడు.

4) ఆ సంధర్బంలో మారీచుడు "మాయలేడిగా మారి రాముని చేతిలో చావడమే మేలని" చెప్పాడు.

(ఈ విధంగా ప్రశ్నకు అనుగుణంగా 4 వాక్యాములు రాసినందుకు మార్కులు ఇవ్వచ్చును.)

15) 1) జటాయువు: ఇతడు దశరథునికి మిత్రుడు. ఒక గ్రద్ద. శ్రీరాముడు పంచవటిలో సీత సంరక్షణ బాధ్యతను ఈయనకు అప్పగించాడు. సీతాపహరణం సమయంలో రావణునితో పోరాడి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. సీతను రావణాసురుడు అపహరించి తీసుకువెళ్ళాడని రామునకి ఈయనే చెప్పాడు.

<u>వ్యాసరూప ప్రశ్నలు</u>

16) 1) మానవజీవితాలను సంస్కరించగల కావ్యం రామాయణం

2) ఇది మానవ హృదయాల నుండి ఎప్పటికీ చెరగని కథ.

3) అమ్మనాన్నల అనురాగం, పుత్రుల పితృవాక్యపాలన, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి శిష్యానురక్తి వంటివి కనిపిస్తాయి.

4) వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం జీవకారుణ్య భావన, ప్రకృతిలాలన వంటి జీవిత పార్శ్వలను స్పృసిస్తుంది రామాయణం.

(ఈ విధంగా ప్రశ్నకు అనుగుణంగా 8 వాక్యాములు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును.)

(లేదా)

**<u>సీతాపహరణం</u>**

1) మారీచుడు మరణిస్తూ సీతా! లక్ష్మణా! అని అరుస్తూ మరణించాడు.

2) సీతాదేవి రామునికి ఆపద కలిగిందేమోనని లక్ష్మణుని వెళ్ళమని చెప్పింది.

3) లక్ష్మణుడు వెళ్ళగానే యతిరూపంలో రావణుడు ప్రవేశించాడు.

4) అతనికి అతిథిమర్యాదలు చేసింది. రావణుడు తనను గురించి ప్రకటించుకున్నాడు. తనను పతిగా స్వీకరించమని అడిగాడు. ఆమె నిరాకరించింది.

5) రావణుడు పది తలలతో భయంకర స్వరూపంతో నిలుచున్నాడు. బలవంతంగా సీతను లంకకు తరలిస్తున్నాడు. సీత ఆర్తనాదాలు చేస్తుంది.

6) అప్పుడే నిద్రిస్తున్న జటాయువుకు సీత ఆర్తనాదాలు వినబడ్డాయి.

7) జటాయువు రావణుని ఎదిరించాడు. ఇద్దరిమధ్య హోరాహోరీగా పోరు సాగింది. చివరకు జటాయువును చంపేసి సీతను అపహరించాడు.

(ఈ విధంగా ప్రశ్నకు అనుగుణంగా 8 వాక్యాములు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును)

17) **<u>సృజనాత్మకత ప్రశ్నలు:</u>**

ఏదైనా అందమైనా ప్రకృతిని లేదా సన్నివేశాన్ని వర్ణిస్తూ కనీసం 8 అర్థవంతమైన సంబంధిత

వాక్యాలు వ్రాయాలి. ప్రతి వాక్యమునకు 1/2 మార్కు చొప్పున కేటాయించవలెను.
ఉదా: సూర్యోదయం/ సూర్యాస్తమయం/ సెలయేరు వంటి వర్ణనలు చేయవలెను.
8 అంశములు – 8 × 1/2 మా = 4 మార్కులు

(లేదా)

శతక కవుల ................ ప్రశ్నావళి.

1. అయ్యా నమస్కారం! మీరు ఏ శతకాన్ని రాశారు? ................
2. శతకం అంటే ఏమిటి?
3. శతక లక్షాలేవి?
4. మీకు నచ్చిన శతకం ఏది?
5. ఏ వయసు లో శతక రచన ప్రారంభించారు?

ఇటువంటి అర్థవంతమైన సంబంధిత ప్రశ్నావళికి మార్కులు కేటాయించాలి. 8×½ = 4మా॥

18) 1. అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి.
2. అశోకుడు నిర్మంచిన మహాబౌద్ధ స్థూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు.
3. బుద్ధుని జీవత ఘట్టాలను శిల్పులుగా మలచడానికి వితరణ చేసినవారి పేర్లు శాసనాలలో లభించాయి.
4. శరీరధర్మ శాస్త్రన్ననుసరించి శిల్పాలు, చిత్రాలు రూపొందించిన ఖ్యాతి ప్రపంచంలో ఇతర ప్రాంతాలలో 14వ శతాబ్దంలోనే ప్రారంభం కాగా అమరావతిలో క్రి॥ శ॥ మొదటి శతాబ్దం లోనే రూపుదిద్దుకుంది.
5. అమరావతి శిల్పంలో ఆనందం, విషాదం, క్రోధం, వీరత్వం, ఆరాధన వంటి భావాలు ప్రస్ఫుటంగా కనిపిసాయి.

(ఈ విధంగా ప్రశ్నకు అనుగుణంగా 8 వాక్యములు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును)

(లేదా)

వీణాకర్ణుడు : ఏమి జరిగింది మిత్రమా ?
చూడాకర్ణుడు : ప్రతిరోజూ ఒక ఎలుక నా ఆహారాన్ని దొంగిలించి నన్ను ఇబ్బందికి గురిచేస్తుంది.
వీణాకర్ణుడు : అయితే దాని సర్వస్వాన్ని అదే కోల్పతేనే ఆ ఎలుక బెడద పోతుంది.
(ఎలుక కలుగును తవ్వి దాని సంపదనంతా దోచుకున్నారు)
చూడాకర్ణుడు : సంపద కోల్పోయిన ఎలుక చాలా బాధకు గురైనది కాబోలు, దానితో ఉత్సాహం కోల్పోయింది.

వీణాకర్ణుడు : ఎవ్వరయినా తన సంపదను కోల్పోయినపుడు వారికిబుద్ధిహీనత ప్రాప్తిస్తుంది.
(సర్వం కోల్పోయిన ఎలుక అక్కడ మనజాలక వనములకు తనవాసాన్ని మార్చుకలది)
(ఈ విధంగా ప్రశ్నకు అనుగుణంగా 8 వాక్యాములు రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును)

## III. భాషాంశాలు: (12 మార్కులు)

19) కనువిప్పు జ్ఞానోదయం అగు, తెలుసుకొను, అనే సంధర్భంలో ఈ జాతియాన్ని ఉపయోగిస్తాం.
కనువిప్పు అనే మాట ఉండేటట్లుగా అర్థవంతమైన వాక్యనిర్మాణమునకు మార్కు కేటాయించవలెను.

20) భగీరథ ప్రయత్నం – మిక్కిలి గొప్ప ప్రయత్నం, పట్టువదలని ప్రయత్నం, తీవ్రప్రయత్నం చేయు అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తాం.
భగీరథ ప్రయత్నం అనే పదం ఉండేటట్లు అర్ధవంతమైన సొంతవాక్యమునకు మార్కు ఇవ్వవలెను.

21) ఉన్నదంతా ఊడ్చుకుపోయింది – ఏమి మిగలకుండా పోవడం, పూర్తిగా నాశనం కావటం, పూర్తిగా పోవడం అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తాం.
ఉన్నదంతా ఊడ్చుకుపోవడం అనే పదం ఉండేటట్లుగా అర్ధవంతమైన వాక్యనిర్మాణానికి మార్కు కేటాయించాలి.

## పార్టు - బి

22. అ) పరధనాపహరణం కన్నా దిరియడం మంచిది
23. ఈ పగిది దుశ్చారిత్రాలు సాగుతాయా?
24. శాతవాహన రాజులచే అమరావతి అభివృద్ధి చెందబడింది.
25. చే
26. కుప్ప పల్లాన్ని పడ్డదని అన్నాడు కోటయ్య
27. ఆ) "ధనము కలదే బలవంతుడు" అని చూడాకర్ణుడు పల్కెను
28. చెప్పక
29. రమ్మనలేదు
30. చదువుతూ
31. అర్థవంతమైన ప్రశ్నార్థక వాక్యం రాసినందుకు మార్కు ఇవ్వలెను.
32. అ) సంయుక్త వాక్యం
33. ఆశీర్వాదార్థక / ఆశీరర్థక